# స్రవంతి

డాక్టర్ ప్రసాద్ కల్లూరి



''కంగ్రాచ్యులేషన్స్ స్రవంతీ! నీ పేపర్ సైన్స్ కాంగ్రెస్ జుబిలీ కాంగ్రెగేషన్‌లో ప్రజంటేషన్‌కు అంగీకరించారు. ఇదుగో కమ్యూనికేషన్'' అంటూ తన చేతిలోని కవర్‌ని స్రవంతికి అందించారు ప్రొఫెసర్ భార్గవ ల్యాబ్‌లోకి వచ్చి. క్షణంపాటు స్పెల్ బౌండ్ అయింది స్రవంతి.

వెంటనే తేరుకుని సిన్సియర్‌గా భార్గవకు పాదనమస్కారం చేసింది.

''అరె, ఏందమ్మా ఇది. ఇదంతా నీ ప్రతిభే కాని, మరొకటి కాదు. అలాంటిది ఇంతలా నువ్వు నన్ను గౌరవించడం నీ సంస్కారం'' అన్నాడు భార్గవ.

''సార్! మీ దగ్గర స్టూడెంట్‌గా రీసెర్చ్ చేయడమే ఒక అదృష్టం. అలాంటిది, సైన్స్ కాంగ్రెస్ వారి జుబిలీ సెలబ్రేషన్స్‌లో పేపర్ ప్రెజెంట్ చేయడమంటే నా పూర్వజన్మ సుకృతం. ఎప్పుడూ మీకు ఋణపడి వుంటాను'' అంది ఎమోషనల్‌గా.

''ఇటీజ్ నైస్ ఆఫ్‌యూ. ఏనీవే, పదిరోజుల లోపు ఫుల్‌లెంత్ పేపర్ రెడీచెయ్యి. ఫైనలైజ్ చేసి పంపుదాం'' అంటూ ల్యాబ్ నుండి వెళ్లిపోయారు.

ఆయన చేతికి అందించిన కమ్యూనికేషన్ మరోమారు చదువుకుంది స్రవంతి. తను యమ్మెస్సీలో గోల్ మెడలిస్ట్.

సి.ఎస్.ఐ.ఆర్. ఫెలోషిప్ హోల్డర్.

కాని, అవన్నీ ఒకటైతే, ఒక జాతీయస్థాయి సెమినార్‌లో పేపరు ప్రజెంటేషన్‌కి అవకాశం లభించడం చాలా గొప్ప విషయం.

ఎలాగైనా బాగా చెయ్యాలని, అప్పటినుండే ప్లానింగ్ మొదలుపెట్టింది.

ఆమెకు ప్రధాన ప్రేరణ, ప్రొఫెసర్ భార్గవ.

సిస్టమ్‌తో బిజీగా వున్న భార్గవ, చిరాగ్గా సెల్ తీశాడు.

''హల్లో ప్రొఫెసర్ భార్గవ. నేను రిజిస్ట్రార్‌ను మాట్లాడుతున్నాను. మీతో కొంచెం మాట్లాడాలి. ఫ్రీగా వున్నారా'' అటువైపునుంచి యూనివర్శిటీ రిజిస్ట్రార్ గొంతు.

వెంటనే అలర్టయ్యాడు భార్గవ.

ఆయనకు తెలుసు, ఎంతో ఎమర్జన్సీ అయితే తప్ప, రిజిస్ట్రార్ తన సెల్‌కు ఫోన్ చెయ్యడు.

''చెప్పండి సార్!'' అన్నాడు వినయంగా.

''భార్గవ. మీరు నా మనిషని ముందుగా ఈ విషయం తెలియజేస్తున్నాను. హైలీ కాన్ఫిడెన్షియల్.

వచ్చేనెల రెండవ వారంలో డీన్స్‌ని అపాయింట్ చేయడానికి వి.సి. ప్లాన్ చేస్తున్నారు. మీకు కావల్సిన సీనియారిటీ, క్రెడెన్షియల్స్ అన్నీ వున్నాయి.

కాకపోతే ఫిజిక్స్ ప్రొఫెసర్ మూర్తిగారు కూడా ప్రయత్నం చేసుకుంటున్నట్టు తెలిసింది.

మీరిద్దరూ సమాన ప్రతిభ వున్నవారు.అందుకని, మీరు గనుక ఒక అవుట్ స్టాండింగ్ పేపర్ నేషనల్ లేదా ఇంటర్నేషనల్ లెవెల్‌లో చూపించగలిగితే, ఇక మీరే డీనన్నమాట. చెప్పాను గదా, చాలా కాన్ఫిడెన్షియల్ విషయం.

నా మనిషిగా మీరు ప్రిపేరుఅవుతారని ఉప్పందించాను. మరలా కలుస్తాను'' అంటూ సెల్ ఆఫ్ చేశాడు అవతలి వైపున వున్న రిజిస్ట్రార్.

ప్రొఫసర్ భార్గవ ఆలోచనలో పడ్డాడు.

అతి చిన్న వయసులో బెస్ట్ సైంటిస్ట్ అవార్డ్ పొందిన వ్యక్తి అతను.

అందరికన్నా పిన్న వయసులో ప్రొఫసర్ అయ్యాడు. అందరూ అతన్ని గౌరవిస్తారు, మేధావిగా.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారికి సలహాదారునిగా, కనీసం నెలకోసారి దేశరాజధానికి వెళ్లే వ్యక్తి.

అప్పటికే అరవైదాకా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనా వ్యాసాల్ని ప్రచురించి, నాలుగు దేశాలకు విజిటింగ్ ప్రొఫెసర్‌గా వెళ్లొస్తున్న వ్యక్తి.

ఇదంతా నాణానికి బొమ్మవైపు మాత్రమే.

సభ్యసమాజం చూసేది కూడా తమకు సంబంధించిన ఈ వైపు మాత్రమే.

ఏ వ్యక్తి అయినా, సందర్భం వచ్చినప్పుడు మాత్రం, తన స్వార్థం కోసం, తన ఎదుగుదల కోసం అవతలి వ్యక్తులను పావులుగా ఉపయోగించుకుంటాడు.

ఇది రాజనీతి కావచ్చు గాని, ఒక ఉన్నతమైన వృత్తిలో వున్న వ్యక్తి చేయదగినది కాదు. ఇక, విషయానికొస్తే తను ఎలాగైనా డీన్ కావాలి.

అంటే, వెంటనే తనకో అఛీవ్‌మెంట్ కావాలి.

అతని మస్తిష్కం తీవ్రంగా ఆలోచించసాగింది.

ఎలా?! ఎలా?! ఎలా?!

**నిద్రపట్టక, తన వర్క్ టేబుల్ దగ్గర కూర్చుని, టేబుల్ లాంప్ ఆన్ చేశాడు. ఎలాగూ చూడాలి గదాని, స్రవంతి తనకు ఇచ్చిన ఫైల్‌లోని పేపర్లను చదవసాగాడు. అద్భుతమైన టాపిక్.**

అతని ఆలోచనలను భగ్నం చేస్తూ,

''మే ఐ కమిన్ సార్?'' తలుపు దగ్గర నిలబడి అడిగింది స్రవంతి.

''కమిన్ స్రవంతీ'' అంటూ ఆహ్వానించాడు భార్గవ.

తన చేతిలో వున్న ఫైల్‌ను ఆయన టేబుల్ మీద పెడుతూ...

''ప్రొఫసర్, మనం సైన్స్ కాంగ్రెస్‌లో ప్రజెంట్ చేయాల్సిన పేపర్ రెడీ చేశాను. ప్రింటవుట్‌తో పాటు సి.డి.లో కూడా లోడ్ చేసి తెచ్చాను.

ఓ నాలుగు రోజుల్లో మీరు కనుక ఫైనలైజ్ చేసి ఇస్తే, ముందుగా వాళ్లకి కాపీ పంపాలి. తర్వాత నేను ప్రిపేరవడానికి వారం టైం వుంటుంది.

పేపర్ ప్రెజెంట్ చేసేది నేనే అయినా, మీరే అంతా దగ్గరవుండి చేయిస్తున్నారు. ఈ అద్భుత అవకాశం నాకు లభించడానికి కారణం మీరే. భగవంతుని దయవల్ల నేను చక్కగా ప్రజెంట్ చేయగలిగితే, నేషనల్ లెవెల్‌లో నాకు గుర్తింపు వచ్చే అవకాశం వుంది.

థ్యాంక్యూ, ఇన్ అడ్వాన్స్ ప్రొఫెసర్'' అంది స్రవంతి.

ఆ రాత్రి భార్గవకు నిద్రపట్టలేదు.

కళ్లముందు కదులుతున్నడీన్ పొజిషన్.

ఆ పొజిషన్‌కి చేరడానికి అవసరమైన కండిషన్.

నిద్రపట్టక, తన వర్క్ టేబుల్ దగ్గర కూర్చుని, టేబుల్ లాంప్ ఆన్ చేశాడు. ఎలాగూ చూడాలి గదాని, స్రవంతి తనకు ఇచ్చిన ఫైల్‌లోని పేపర్లను చదవసాగాడు.

అద్భుతమైన టాపిక్.

అందులోనూ బయోమెడికల్ ఫీల్డ్ అంటే అందరూ మెచ్చుకుంటారు.

ప్రతి పేజీలోనూ చక్కని వివరణ, విషయ సమీకరణాలు భార్గవని ముగ్ధుణ్ణి చేశాయి.

అంతమేధావికీ అద్భుతంగా అనిపించేలా చేశాయి.

విపరీతమైన సుపీరియారిటీ కాంప్లెక్స్ వున్న భార్గవకు కూడా క్షణంపాటు మతిపోయింది.

మనసులోనే స్రవంతిని అభినందించాడు.

ఫైల్ క్లోజ్ చేసి తిరిగి బెడ్‌మీద వాలాడు.

తెలియని రెస్ట్ లెస్‌నెస్.

ఆలోచన అంతా, ఆ రోజు యూనివర్శిటీ రిజిస్ట్రార్ చెప్పిన విషయం గురించే.

ఎలా సాధించాలి?!

అలా ఆలోచించడం, మథన పడటం లోంచి...

ఒక్కసారి మెరిసింది ఓ ఆలోచన

అది కూడా, ఒక్క వాక్యం బేస్ చేసుకుని...

'నేను చక్కగా ప్రెజెంట్ చేయగలిగితే, నేషనల్ లెవల్లో గుర్తింపు వచ్చే అవకాశం వుంది.'

అయితే ఆ గుర్తింపు లభించేది, తన దగ్గర రీసెర్చ్ చేస్తున్న స్రవంతికి.

అతని మెదడు షార్ప్‌గా ఆలోచించింది.

కేవలం ఒక సంవత్సరం క్రిందట రీసెర్చ్‌కు చేరిన స్రవంతికంటే, తనకు లభించాల్సిన 'డీన్' పొజిషన్ వైపే అతని మేధస్సు మొగ్గు చూపింది.

స్రవంతి ఎలాగూ మరో రెండు సంవత్సరాలు తన దగ్గర వర్క్ చేయాలి.

అలాంటి అవకాశాలు తరువాతనైనా వస్తాయి, ఆమెకు.

కాని,

డీన్ పొజిషన్ తన ప్రిస్టేజికి సంబంధించింది.

ఏమాత్రం తేడా వచ్చినా భార్గవ భరించలేడు.

దాదాపుగా గంటదాకా సాగింది ఈ సైకలాజికల్ కన్‌ఫ్రంటేషన్ అతని మనస్సులో, ఫైనల్‌గా అతనిలోని స్వార్థమే గెలిచింది.

***

ప్రొఫెసర్ భార్గవ, మీరు అర్జంటుగా వి.సి.గారి ఛాంబర్‌లోకి రండి'' అని ఫోన్ చెప్పాడు పి. ఎ.

అప్పుడే డిపార్ట్‌మెంట్‌కి వచ్చి, సీట్లో సెటిలైన భార్గవకి ఏమీ అర్థంకాలేదు. ఎంతో అవసరమైతే తప్ప, వి.సి. ప్రొఫెసర్స్‌ని కలవమనరు.

అలాంటిది, అంత అర్జంటుగా తనను ఎందుకు రమ్మన్నట్లు. వెంటనే బయలుదేరి పావుగంటలో వి.సి.ఛాంబర్‌కు చేరుకున్నాడు.

లోపలికి వెళ్లేసరికి, ఇతర డీన్లు, ప్రొఫెసర్లు కూర్చుని వున్నారు. వెళ్లడం ఆలస్యం, వి.సి.భార్గవను తన ప్రక్క సీట్లో కూర్చుని వున్న సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌కి పరిచయం చేశాడు.

ఆ సందర్భంలో ఆయన అక్కడ వుండటం



## నిరీక్షణ

సినిమా రంగంలో జయాపజయాలు ఎంతగా ప్రభావితం చూపుతాయంటే దానికి గాయత్రి జోషి ఒక ఉదాహరణ. మోడల్‌గా నటించే ఈ అమ్మాయి 'స్వదేశ్' సినిమాలో హీరోయిన్‌గా సెలెక్టయ్యేసరికి అందరూ ఆకాశానికెత్తేశారు. టివిల్లో, పత్రికల్లో ఒకటే ఇంటర్వ్యూలు. మొదటి సినిమాతోనే షారూక్ పక్కన నటించడానికి మించిన అదృష్టమేముంది అన్నారు. కాని స్వదేశ్ ఫ్లాపయింది. అంతే, ఆ తరువాత గాయత్రి మొహం చూసే వాళ్ళు లేకుండా పోయారు. గాయత్రి మళ్ళీ మోడలింగ్‌లోకి వెళ్ళిపోయింది. మరో అదృష్టంకోసం గాయత్రి ఇప్పుడు నిరీక్షిస్తూ వుంది.

ఎందుకో అర్థం కాలేదు. అయినా, పరిచయాలు పూర్తి అయ్యాయి.

వి.సి.మాట్లాడటం మొదలుపెట్టారు.

''ప్రొఫెసర్ భార్గవ, మీరు డీన్‌గా ఛార్జ్ తీసుకున్న పదిరోజుల్లోనే ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టం. మీ దగ్గర రీసెర్చ్ చేస్తున్న బ్రిలియంట్ స్టూడెంట్ స్రవంతి సూయిసైడ్ చేసుకుందిట''

అతని మాటలు పూర్తికాలేదు, షాక్‌కి లోనయ్యాడు ప్రొఫసర్ భార్గవ.

అతని మెదడు పనిచేయడం మానివేసింది. యాంత్రికంగా వారి మాటలు వినసాగాడు. ఆలోగా యస్.పి. అందుకున్నాడు.

''ప్రొఫెసర్, వి.సి.గారు చెప్పినట్లు, అంతటి బ్రిలియంట్ స్టూడెంట్ ఆత్మహత్యకు పాల్పడటం ఆశ్చర్యంగా వుంది. తన రూంమేట్ రెగ్యులర్‌గా వాడే స్లీపింగ్ పిల్స్ నలభై వేసుకుందిట. రాత్రి పొద్దుపోయేవరకు ఏదో రాసుకుంటుంటే, రూంమేట్ అడిగిందట కూడా. స్రవంతి వర్క్ వుందని చెప్పిందట.

పైగా సూయిసైడ్ నోట్‌లో తన మరణానికి ఎవ్వరూ కారణం కాదని, తాను ఆశించినంత ఫలితాలను సాధించలేక, ఓడిపోయి ఈ లోకం విడిచివెళుతున్నట్లు రాసింది. అరగంట క్రితం బాడీని హాండోవర్ చేసుకుని, పోస్ట్‌మార్టంకి పంపాము'' అంటూ ముగించాడు.

తన తోటి ప్రొఫెసర్లు సానుభూతి ప్రకటిస్తుంటే, ఎలా రియాక్టవ్వాలో తెలియక అచేతనంగా వుండిపోయాడు, డీన్ భార్గవ.

అరగంట తర్వాత అతి కష్టంమీద తన ఛాంబర్‌కి చేరుకున్నాడు.

కాసింత రిలాక్స్ అయ్యాక, అసలేం జరిగి వుంటుందని ఆలోచించసాగాడు. అంత హఠాత్తుగా స్రవంతి అంత విపరీత నిర్ణయం ఎందుకు తీసుకున్నట్లు?!

ఆరోజంతా ఎలా గడిచిందో భార్గవకే తెలియదు.

సాయంత్రం ఆరుగంటలకు బయలుదేరి తన క్వార్టర్‌కు వచ్చాడు భార్గవ.

ఏదో పనిమీద ఇంట్లో వారందరూ ఊరికి వెళ్లినందువల్ల, ఇంట్లో ఒక్కడే వున్నాడు. అలవాటు ప్రకారం మెయిల్ బాక్స్ తెరిచి, లోపలున్న లెటర్లను చేతిలోనికి తీసుకున్నాడు. ఎక్కడినుంచి వచ్చాయో చూసిన అతనికి, ప్రత్యేకంగా సీల్ చేయబడిన, ఎటువంటి స్టాంపులు అతికించని ఒక పెద్ద కవర్ కనబడింది.

క్యూరియస్‌గా ఫ్రం అడ్రస్ చూశాడు. ఏమీ రాయలేదు. తన అడ్రస్ కూడా నీట్‌గా కంప్యూటర్‌లో టైపు చేయబడి వుంది.

ఆసక్తి పెరిగింది.

తాళం తీసి, సోఫాలో కూర్చుని జాగ్రత్తగా ఆ పెద్ద కవర్‌ని తెరిచి చూశాడు.

నీట్‌గా మడిచివున్న నాలుగు పేజీలు, వాటితోపాటు ఒక గిఫ్ట్‌ప్యాక్, కాస్తమందమైనది.

గిఫ్ట్‌ప్యాక్ టీపాయ్ మీద పెట్టి ఆ మడచివున్న కాగితాలను ఓపెన్ చేశాడు

అంతే–

అతను ఎంతగా షాక్ అయ్యాడంటే, ముఖమంతా చెమటతో నిండిపోయింది ఒక్క క్షణంలో..

కారణం,

అది స్రవంతి రాసిన ఉత్తరం కాబట్టి?!!

మొదట 'తను ఏమన్నా పొరబడ్డాడేమో' అనుకున్నాడు.

కాని, కళ్ల ఎదురుగా క్లియర్‌గా వుంది స్రవంతి చేతిరాత.

చదవడం మొదలుపెట్టాడు.

''ప్రొఫెసర్‌గారికి,

నమస్కారములు.

మీరు, ఈ విధమైన సందర్భం వస్తుందని ఊహించివుండకపోవచ్చు. కాని ఇలా జరగడానికి కారణం ఎవరన్నది మీకుతెలుసు.

ఆ రోజు నేను ఫైల్ ఇచ్చి, కరక్ట్ చేసి ఇమ్మన్నాను. దానికోసం దాదాపు వారం రోజుల తర్వాత నేను అడిగితే, సైన్ కాంగ్రెస్ జుబ్లీ ఈవెంట్ కో ఆర్డినేటర్ మీతో మాట్లాడారని, మీరు నా పేపర్ గురించి వివరించినప్పుడు, అది అసంపూర్ణంగా వుందని, అందుచేత కేవలం సావనీర్‌లో ప్రచురణకు మాత్రం అంగీకరించే అవకాశం వున్నదని, నాతో అన్నారు.

అప్పటికీ నేను డిస్సపాయింట్ కాలేదు. ఫరవాలేదు అనుకున్నాను.

మొదటి ప్రయత్నమే ప్రచురణదాకా వెళుతుంది గదా అని సంతోషించాను.

అంతనమ్మకం, నాకు గురువుగా మీ మీద. మీ గైడెన్స్ మీద.

కాని, వాస్తవానికి జరిగింది వేరు.

కేవలం జుబిలీ వేడుకలలో పాల్గొనేటందుకు వెడుతున్నానని మమ్మల్ని నమ్మించి బయలుదేరి వెళ్లారు.

నేను దాదాపు మూడునెలలు నిద్రాహారాలు మానుకుని, శ్రమించి తయారుచేసిన రీసెర్చ్ పేపర్‌ని, నాకు బదులుగా మీరు ప్రెజెంట్ చేశారు.

మీకు తెలుసు ఈ పేపర్ నాకెరీర్‌కు ఎంతో ముఖ్యమని.

నేను కోరి మీ దగ్గర రీసెర్చ్ స్కాలర్‌గా చేరింది, మీ మేధస్సును, మీ కమిట్‌మెంట్‌నుచూసి.

మీ సిన్సియారిటీని గమనించి.

కారణమేమయివుంటుందని వాకబుచేశాను.

మీ డీన్‌షిప్ రేస్ గురించి తెలియవచ్చింది.

కాకపోతే, మీరు ఇలా కాంప్రమైజ్ అవుతారని కల్లోకూడా ఊహించలేదు. ఈవెంట్ నుంచి తిరిగివచ్చాక, ఎన్నో విషయాలు మాకు చెబుతారనుకున్నాను. మీరు మాత్రం ముభావంగా వుండిపోయారు.

కాని, నిన్న మీరు డిపార్ట్‌మెంట్‌కి రాకముందు ఓ సంఘటన జరిగింది.

ల్యాబ్‌లో రీడింగ్స్ తీసుకోవడం కోసం ముందుగా నేను సిస్టమ్ దగ్గరకు వెళ్లి కూర్చున్నాను.

ప్రక్కన వున్న యాంటీ రూంలో నుండి మాటలు వినిపించాయి.

వారిలో ఒక వాయిస్ మన అటెండర్‌ది.

రెండవ వాయిస్ ఫిజిక్స్ అటెండర్ రాముడి.

మీరు మామూలుగా మెరిట్ బేసిస్‌లో ప్రొఫెసరయినట్లు, డీన్ కూడా అయ్యారని నేను అప్పటివరకు భావించాను.

నా నమ్మకాన్ని వమ్ముచేసే కొన్ని వాస్తవాలు తెలియవచ్చాయి.

మీరు సైన్స్ కాంగ్రెస్‌లో ప్రెజెంట్ చేసిన రీసెర్చ్ పేపర్ కారణంగానే మీరు డీన్ అయ్యారని తెలిసింది.

అంటే, ఏమాత్రం ఎథిక్స్ లేకుండా, నా అఛీవ్‌మెంట్ అడ్డుపెట్టుకుని మీరు ఒకమెట్టు ఎదిగారు.

అంటే నన్ను మానసికంగా మర్డర్ చేశారు.

పులిమీద పుట్రలా, వచ్చే ఆదివారం మీ పేపర్ ప్రజెంటేషన్‌ని అభినందిస్తూ వి.సి.గారి ఆధ్వర్యంలో మన యూనివర్శిటీ ఆడిటోరియంలో మీకు సన్మానమని తెలిసింది.

ఇక తట్టుకోలేకపోయాను.

'పేపర్ ప్రజంటేషన్ అనబడే గ్రంథ చౌర్యం'. దాదాపు అన్ని యూనివర్శిటీలలోను ఎయిడ్స్‌లా వ్యాపించింది. ఈ విధంగా తమ స్టూడెంట్స్ సాధించిన దాన్ని స్వార్థంతో గైడ్స్ సొంతం చేసుకోవడం నాకు తెలుసు, మీకు జరగబోయే సన్మానాన్ని చూసి భరించలేనని, మీ బండారం బయటపెట్టడం కష్టంకాదు. కాని, గురువైపోయారు.

ఎనీవే,

నా శవం మీద మీ 'డీన్' పొజిషన్‌ని చల్లగా కాపాడుకోండి.

అందుకే నా సూయిసైడ్నోట్‌లో కూడా మీపేరు ప్రస్తావించలేదు.

కాని, ఒక్కటి మాత్రం గుర్తుంచుకోండి...

మీరు మనిషిగా విలువకోల్పోయారు.

'ది సీజ్ ఎ మోరల్ డెత్ ఫర్‌యు'

డీన్ కాదు, రేపు మీరు వి.సి. అయినా ఆశ్చర్యపోను.

ఎందుకంటే, ఒక మెట్టు దిగజారాక, ఇక మనిషికి అన్నీ జారుడుమెట్లే. కాని, ఈ లోకంనుండి సెలవు తీసుకునేముందు నాదో చిన్నమనవి-

కనీసం ఇకనైనా 'మనిషి'గా బతకండి.

లేకపోతే-

నా బతుకులా, ఇక ఎందరి బతుకులో తెల్లవారిపోతాయి.


ఇప్పటికీ గురువుగా మిమ్ము గౌరవించే-

అర్థాంతరంగా ఆగిపోయిన

'స్రవంతి'-

ఆఖరు పదాన్ని చదివిన భార్గవ, అచేతనంగా నిలిచిపోయాడు.

★



## మాటల్లో చెప్పలేని థ్రిల్

'పింజర్' సినిమాలో చక్కటి నటనను చూపించిన సందాలి సిన్హా తరువాత రెండు మూడు సినిమాల్లో యాక్ట్ చేసేంది కానీ, అవి బాక్సాఫీస్ వద్ద ఢమాల్‌మన్నాయి. ఆ తరువాత టివిల్లోకి వచ్చేసింది. నిజానికి ఆమె ఒకప్పుడు టివి నుంచే వచ్చింది. ఏదోఒకరకంగా తెరమీద కనిపించడమే ఇష్టమట! తెరమీద మనల్ని జనం మైమరచి చూస్తున్నప్పుడు కలిగే థ్రిల్ మాటల్లో చెప్పలేనిదని అంటుంది. అయినా ఇదొక ఆశ నిరాశల ప్రపంచం, ఆశతోనే జీవిస్తూ వుండాలని అంటుంది సందాలి. ఎక్స్‌పోజింగ్‌కి అడ్డుచెప్పని ఈ నటికి గుడ్‌లక్ వుందో లేదో చూడాలి.